క్లుప్తంగా

చింతూరు సీఐగా గజేంద్ర కుమార్



చింతూరు: చింతూరు సీఐగా ఎం.గజేంద్ర కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఆయన ఎటపాక సర్కిల్ సీఐ పనిచేస్తూ చింతూరుకు బదిలీపై వచ్చారు. సీఐ గా బాధ్యతలు చేపట్టిన ఆయకు ఎస్ఐ శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది అభినందనలు తెలిపారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

చింతపల్లిరూరల్: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీడీవో ఆశాజ్యోతి అన్నారు. ఆమె శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనే ఆసక్తి, అర్హత కలిగిన యువతీయువకులు సమీపంలో ఉన్న సచివాలయంలో లేదా 1902కి కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



ములియపుట్టులో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ చంటమ్మ

హుకుంపేట: మండలంలోని ములియపుట్టు పంచాయతీ కేంద్రంతో పాటు భీరం, కుల్లుపాడు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం స్థానిక సర్పంచ్ సబ్బరి చంటమ్మ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థులకు వాలీబాల్ కిట్ల పంపిణీ



వాలీబాల్ కిట్లు అందజేస్తున్న ఎస్ఐ సంతోష్‌కుమార్

డుంబ్రిగుడ: క్రీడాలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని, చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని డుంబ్రిగుడ ఎస్ఐ సంతోష్‌కుమార్ అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణంలో డుంబ్రిగుడ జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం పోలీసుల ఆర్థిక సాయంతో వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాలకు సంబంధించి ఎటువంటి అవసరం ఉన్న తన దృష్టికి తీసురావాలన్నారు.

ఆదివాసీల సమస్యలపై రాజీలేని పోరాటం

కొయ్యూరు: ఆదివాసీల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రామకృష్ణ అన్నారు. చింతలపూడి పంచాయతీ లొద్దిపాకలలో శనివారం నిర్వహించిన మండల సమితి మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పి.సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం అంతా పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు దర్శి సతీష్, మాజీ నాయకులు దేముడు, మహిళ సమాఖ్య నాయకురాలు వంతల లక్ష్మి, ఇరువాడ సత్యవతి, దివానం పాల్గొన్నారు.

వారపు సంతలో విస్తృతంగా పోలీసు తనిఖీలు



ముంచంగిపుట్టులో తనిఖీలు చేస్తున్న పోలీసులు

ముంచంగిపుట్టు: స్థానిక వారపు సంతలో శనివారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జోలాపుట్టు, డుడుమ, కుమడ మార్గాల నుంచి వచ్చే ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ బస్సులను స్థానిక ఎస్ఐ రవీంద్ర ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. అనుమానితులను ప్రశ్నించి విడిచిపెట్టారు. మావోయిస్టుల వారోత్సవాలతో ఏవోబీలో పోలీసులు అప్రమత్తమై తనిఖీలను ముమ్మరం చేశారు. మాచ్‌ఖండ్, జోలాపుట్టులలో రాకపోకలపై బీఎస్ఎఫ్ బలగాలు దృష్టి సారించాయి. అడుగడుగునా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వ కార్యలయాల వద్ద రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు.

గ్రామ స్వరాజ్య దీపికలు



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న రాజేంద్రపాలెం సచివాలయ భవనం

- సమస్త సేవలు ప్రజల ముంగిటకే
- రేషన్‌కార్డు నుంచి రిజిస్ట్రేషన్ల వరకూ..
- అందుబాటులో 12 శాఖల సిబ్బంది
- వలంటీర్లతో ఇంటి వద్దకే పథకాలు
- సత్వరమే సమస్యల పరిష్కారం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక గ్రామ స్థాయిలో సమగ్ర అభివృద్ధికి, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించేలా సచివాలయాలను ఏర్పాటు చేసింది. రేషన్ కార్డు నుంచి కులధ్రువీకరణ పత్రం వరకూ, నవరత్న పథకాలు అర్హులకు చేరేలా, ప్రతి అవసరానికి మండల కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే పని లేకుండా సచివాలయాలు ప్రజల అవసరాలు తీరుస్తున్నాయి. ప్రజా సంక్షేమానికి భరోసాగా నిలుస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న సచివాలయ వ్యవస్థ రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేస్తోంది.



నా పేరు ఎ.శ్రీనివాస్, మాది యూ.చీడిపాలెం. నాతో పాటు గ్రామస్తులంతా ఇది వరకు ఒక్కో పని కోసం మండల కేంద్రంలో ఒక్కో కార్యాలయానికి వెళ్లి అవస్థలు పడేవాళ్లం. ఇప్పుడు దాదాపు అన్ని ప్రభుత్వ సేవలు గ్రామ సచివాలయంలోనే లభ్యమవుతున్నాయి. దీంతో ప్రతి ఒక్కరికీ వ్యయ ప్రయాసలు తగ్గాయి. గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం.



యూ.చీడిపాలెం సచివాలయం

కొయ్యూరు : పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే..ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహం తప్పనిసరి. అందుకోసమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పలు పథకాలు అమలు చేస్తున్నారు. వాటిని ప్రజలకు చేరువ చేయడానికి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారు. పాలనా సౌలభ్యం కోసం ప్రతి రెండువేల జనాభాకు గ్రామ సచివాలయాన్ని నెలకొల్పారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో మండలంలో సంక్షేమం క్రమం తప్పకుండా ప్రతి కుటుంబానికి అందింది. ఇచ్చిన హామీలను దాదాపు వంద శాతం నెరవేర్చారు. గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచింది. సచివాలయాలకు అధునాతన భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించారు. ఇందుకోసం రూ.కోట్లు వెచ్చిస్తున్నారు.

- మండలంలో 23 గ్రామ సచివాలయాలు ఉండగా ఇందులో 16 భవనాలు పూర్తయ్యాయి. యూ.చీడిపాలెం, కంఠారం, వెలగలపాలెం, బూదరాళ్ల, శరభన్నపాలెం, నడింపాలెం, కొండగోకిరి, చిట్టింపాడు, శరభన్నపాలెం, కొమ్మిక, బంగారంపేట, అంతాడతో పాటుమరో నాలుగు సచివాలయాల నిర్మాణంపూర్తయి, ప్రారంభయ్యాయి.
- కొయ్యూరు, మంప, రేవళ్లు, ఎం.భీమవరం, రాజేంద్రంపాలెం, చీడిపాలెం, మర్రివాడ నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కో సచివాలయ భవన నిర్మాణానికి రూ.40 లక్షల చొప్పున ఖర్చు చేశారు. 12 శాఖల సిబ్బంది సచివాలయాల్లో అందుబాటులో ఉంటున్నారు.

భవన నిర్మాణాలకు నిధులు

మొత్తం సచివాలయ భవనాలు	:	23
పూర్తయినవి	:	16
నిర్మాణంలో ఉన్నవి	:	7
ఒక్కో భవనానికి వ్యయం	:	రూ.40 లక్షలు



గూదరాళ్ల సచివాలయంలో జగనన్న సురక్ష వినతులు పరిశీలిస్తున్న సచివాలయ సిబ్బంది



మండలం : కొయ్యూరు

పంచాయతీలు	:	33
సచివాలయాలు	:	23
గ్రామాలు	:	312
మండల జనాభా(2011)	:	52,434
సచివాలయ సిబ్బంది	:	188
వలంటీర్లు	:	321

సేవలు బాగున్నాయి

సచివాలయాల వల్ల పనులు సులభంగా జరుగుతున్నాయి. సేవలు బాగున్నాయి. సర్టిఫికెట్లతో పాటు వ్యవసాయానికి సంబంధించిన 1/బీలు, అడంగల్ తదితర పత్రాల కోసం మండల కేంద్రానికి వెళ్లవలసిన అవసరం లేదు. దీంతో వ్యయప్రయాసలు తగ్గాయి.

– బి నాగేశ్వరరావు, సింగవరం

అందుబాటులో అన్ని సేవలు



సచివాలయాల కారణంగా అన్ని సేవలు గ్రామాల్లోనే అందుబాటులోకి వచ్చాయి. మండలంలోని ఇప్పటి వరకు 16 సచివాలయాల భవనాల నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలిన భవనాల నిర్మాహణం వేగంగా జరుగుతోంది.త్వరలో వాటిని కూడా పూర్తి చేయించి, ప్రారంభోత్సవం చేయిస్తాము.సచివాలయ సిబ్బంది కూడా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. – **లాలం సీతయ్య, ఎంపీడీవో**

సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశ్వరరావు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ముంచంగిపుట్టు మండల అధ్యక్షుడు మల్లికార్జున్

డుంబ్రిగుడ: అరకులోయ నియోజక వర్గం హుకుంపేట మండల కేంద్రంలో నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు కోరారు. డుంబ్రిగుడలో శనివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్సు యాత్రను పార్టీ కార్యకర్తలు సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు, లలిత, ఎంపీటీసీలు విజయ, సర్పంచ్‌లు నాగేశ్వరరావు, వెంకటరావు, సుబ్బారావు, మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు శాంతి, ఉపాధ్యాక్షుడు జగ్గునాయుడు, గణపతి, సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, కృష్ణారావు, బాక సింహచలం,చిరంజీవి, లీలారాణి, నాగేశ్వరరావు, మహాదేవ్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: నియోజకర్గంలోని హుకుంపేటలో నిర్వహించనున్న సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్ అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంగడ రమేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, సర్పంచులు గంగాధర్, నీలకంఠం, వైఎస్సార్‌సీపీ మండల నేతలు జయదేవ్, కొండలరావు, శివ, తిరుపతి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి వద్ద పింఛన్ అందజేత

అరకులోయటౌన్: మండలంలో పింఛన్ల పంపిణీ చురుగ్గా సాగుతోంది. దూరం ప్రాంతాల్లో ఉన్న పింఛన్‌దారుల వద్దకు సైతం వలంటీర్లు వెళ్లి నగదు అందజేస్తున్నారు. కొత్తభల్లుగుడ పంచాయతీ జనంగుడ గ్రామానికి చెందిన వృద్ధుడు బూర్జ సుందర్‌రావు అనారోగ్యంతో అరకులోయ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో అక్కడకు వలంటీర్ పొద్దు సోనిక వెళ్లి శనివారం ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సమక్షంలో పింఛన్ నగదు అందజేశారు. దీంతో వలంటీర్‌ను పలువులు అభినందించారు.



వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ, వలంటీర్

ఆపన్నులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

హుకుంపేట: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, జగనన్న పాలనలో సమస్యలు తక్షణమే పరిష్కారమవుతున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం అన్నారు. సూకూరు పంచాయతీ బిరిసింగి గ్రామానికి చెందిన దివ్యాంగ యువకుడు వంతాల బుజ్జిబాబు, సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న చట్రాయిపుట్టు గ్రామానికి గోమంగి గౌతమ్‌నాన్ అనే బాలుడికి నూతనంగా మంజూరైన పింఛన్‌ను ఆయన శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు కిలగడ సింహాచలం, జెడ్పీటీసీ ప్రత్యేక చొరవతో తమకు పింఛను మంజూరైనట్టు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, స్థానిక ఎంపీటీసీ కిలగడ సింహాచలం,సర్పంచ్ దనసాని సత్యవతి, నాయకులు మురళి, చిన్నేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న బాలుడికి పింఛను అందజేస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం

అర్హులందరూ ఓటర్లుగా నమోదు కావాలి

గంగవరం : మండలంలోని 36 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓట్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ శ్రీమన్నారాయణ తెలిపారు. మండలంలో పలు పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల నమోదును శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరూ ఓటర్లుగా నమోదు కావాలని కోరారు. కొత్తాడ, బి.ఎస్.ఆర్. పట్నం, పిడతమామిడి పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ శ్రీమన్నారాయణ, గంగవరం, లక్కొండ, ఆముదాలబంద పోలింగ్ కేంద్రాలను ఆర్ఐ ఫయాజ్ బాషా పరిశీలించారు. వారి వెంట వీఆర్వోలు రామలక్ష్మి, అప్పలకొండ, రవికుమార్, రాజామణి ఉన్నారు.

డుంబ్రిగుడ: మండలంలోఅరకు, డుంబ్రిగుడ, కురిడి తదితర పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ నాగమ్మ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ముజీబ్,ఆర్ఐ హరి తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: అర్హులందరూ ఓటర్లుగా నమోదు కావాలని తహసీల్దార్ నర్సమ్మ తెలిపారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆమె పరిశీలించి, మాట్లాడారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి ఇదే చివరి అవకాశమన్నారు.

రాజవొమ్మంగి: మండలవ్యాప్తంగా గల 52 పోలింగ్ బూత్‌లలో శనివారం ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించినట్టు స్థానిక తహసీల్దార్ వై.వి. సుబ్రహ్మణ్యాచారి తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఆదివారం కూడా కొనసాగుతుందన్నారు. శనివారం నిర్వహించిన డ్రైవ్‌లో 89 దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు.

ఎటపాక: అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని ఎటపాక పంచాయతీ కార్యదర్శి పద్మ సూచించారు. శనివారం సచివాలయంలో బూత్ లెవెల్ అధికారులు,ఏజెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియ,మార్పులు,చేర్పులను పరిశీలించారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి

ముంచంగిపుట్టు: బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఏపీఎం దేవమంగ అన్నారు. మండల కేంద్రంలో శనివారం వెలుగు ఏపీఎం ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు బాల్యవివాహాలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం దేవమంగ మాట్లాడుతూ బాలికలకు 18, బాలురకు 21 ఏళ్లు నిండిన తరువాతే వివాహాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు భవాని, జగదాంబ, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



కిటుములలో అభివృద్ధిని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



దూసరపాము వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



కన్నాయిగూడెంలో బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



జగ్గవరంలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిని వివరిస్తున్న నాయకులు

చింతపల్లిరూరల్/రాజవొమ్మంగి/ఎటపాక/కూనవరం/: సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్ననే సీఎంగా గెలిపించుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. పలు గ్రామాల్లో 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని పండగ వాతావారణంలో నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డులను, పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

- చింతపల్లి మండలం కిటుముల సచివాలయం పరిధిలోని శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, ఎంపీటీసీ వనుము పోతురాజు, ఉప సర్పంచ్ సుర్ల అప్పారావు, కన్వీనర్ కొర్ర సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.
- రాజవొమ్మంగి మండలంలోని దూసరపాము గ్రామ సచివాయం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, ఉప సర్పంచ్ అధికారి సత్యన్నారాయణ, నాయకులు మంతెను ముసలయ్య, కనిగిరి రాజుబాబు, తోలాటి బుజ్జి, నాగులాపల్లి కుశరాజు, రాంబాబు తదితరులు ఈ కార్యక్రమం నిర్వహించారు.
- ఎటపాక మండలం కన్నాయిగూడెం సచివాలయంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ వర్స బాలకృష్ణ, సర్పంచ్ పెనుమల్లి నాగమణి, సచివాలయ కన్వీనర్లు శివబాబు, నాగరాజు, మణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.
- కూనవరం మండలం జగ్గవరం సచివాలయంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియా దాస్, మేరుకులం రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధర్, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు, మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జాబాబు, అరవా దివకర్, సోండె పాపారావు, మడకం పూర్ణ, సర్పంచ్ నూపా వెంకన్న బాబు, నందికొండ నర్సింహరావు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు శిక్షణ

చింతపల్లిరూరల్/కొయ్యూరు: రెండు మండలాల్లోని సచివాలయాల సిబ్బంది, వలంటీర్లకు ఈనెల 4 నుంచి శిక్షణ ఇవ్వనున్నట్టు చింతపల్లి ఎంపీడీవో ఆశాజ్యోతి, కొయ్యూరు ఎంపీడీవో లాలం సీతయ్య శనివారం తెలిపారు. అన్ని సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తప్పక హాజరు కావాలని కోరారు.

పర్యాటక ప్రాంతాల్లో స్నేహపూర్వక వాతావారణం



మాట్లాడుతున్న అనంతగిరి ఎస్ఐ కరక రాము

అనంతగిరి: పర్యాటక ప్రాంతాల్లో స్నేహపూర్వక వాతవరణం నెలకొల్పాలని అనంతగిరి ఎస్ఐ కరక రాము అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైనా బొర్రా మోటర్ యూనియన్ సభ్యుల సమావేశాన్ని శనివారం బొర్రా రైల్వేస్టేషన్ వద్ద నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వాహనాలు నడిపే వారికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైనా మోటర్ యూనియన్ అధ్యక్షుడు శ్యామ్‌తో పాటు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలోని ఉపాధ్యక్షుడు బుజ్జి, కార్యదర్శి భగవాన్, ట్రెజరర్ వేలు పాల్గొన్నారు.

తుపాను హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

గంగవరం : తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి కె.విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైతులు తీసుకోవల్సిన జాగ్రత్తలు, సత్వర చర్యల గురించి ఆయన వివరించారు. ధాన్యాన్ని సురక్షిత ప్రాంతంలో ఆరబెట్టుకోవాలన్నారు. వరి పనలు పొలంలో ఉంటే తవడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెట్ట పంటలైన పత్తి, మిరప చేనుల్లో వర్షపు నీరు నిలవ లేకుండా చూడాలన్నారు.

వై.రామవరం : తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులంతా అప్రమతంగా ఉండాలని తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాసరావు సూచించారు. రాబోయే 2, 3 రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షం కురిసే సమయంలో గిరిజన ప్రాంతంలో కొండవాగుల సమీపానికి వెళ్లవద్దని హెచ్చరించారు. రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటి కప్పుడు సమాచారం అందించాలని తహసీల్దార్ ఆదేశించారు.

కోతలు వాయిదా వేసుకోవాలి

కొయ్యూరు: తుపాను హెచ్చరికల నేపథ్యంలో వరికోతలు వాయిదా వేసుకోవాలని ఏవో ఉమాదేవి సూచించారు. ఇప్పటికే నూర్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలని తెలిపారు. తడిసిన పనలపై మొక్క రాకుండా ఐదుశాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. పత్తి, అపరాల పొలాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు.

జగనన్నే మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలి

చింతపల్లిరూరల్: జగనన్నే మళ్లీ సీఎంగా గెలిపించుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలోని ఎర్రబొమ్మలులో శనివారం కన్వీనర్లు, గృహసారథులు, గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రజలకు సచివాలయాలు,ఆర్బీకేల ద్వారా ఇంటివద్దే సేవలు అందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కార్యదర్శి గణబాబు, సర్పంచ్ లోతా పండయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎర్రబొమ్మలులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య

దూసరపాములో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



వికసిత్ సంకల్ప యాత్రలో భాగంగా దూసరపాములో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం

రాజవొమ్మంగి : పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మండలంలోని దూసరపాములో శనివారం జరిగింది. ఈనెల 10వ తేదీ వరకు ఈ యాత్ర మండలంలోని 19 పంచాయతీల్లో జరుగుతుందని నోడల్ ఆఫీసర్ / స్థానిక ఎంపీడీవో ఎల్. యాదగిరీశ్వర్రావు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివిధ శాఖల అధికారులు వివరించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఉషశ్రీ, సర్పంచ్ చీడి శివ, ఎంపీడీవో యాదగిరీశ్వర్రావు, ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.